


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 30 అక్టోబర్ 2025 - పేజీలు 9


# ట్రావెల్స్ బస్సులపై కొనసాగుతున్న తనిఖీలు..!




## పల్నాడులో 17 కేసులు

"ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై రవాణా శాఖ అధికారులు చేపట్టిన తీవ్ర తనిఖీలు మూడో రోజు కూడా కొనసాగాయి. గత మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 120 ట్రావెల్స్ బస్సులను సీజ్ చేసిన అధికారులు, 371 కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో రూ.7.12 లక్షల నగదు జరిమానాలు వసూలు చేశారు. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 39 మంది మరణాలు సంభవించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జారీ చేసిన కఠిన ఆదేశాలు ఈ దాడులకు బలాన్నిచ్చాయి."

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య:** గత శుక్రవారం తెల్లవారుజామున కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ స్లీపర్ బస్సు ఘోర ప్రమాదంలో చిక్కుకుంది. టూ-వీలర్‌తో ఘర్షణకు గురై ఆ బస్సు మంటల్లో మునిగిపోయింది. దీంతో 19 మంది సజీవ దహనం కాగా, 20 మంది మృత్యువాత పడ్డారు. ఈ దుర్ఘటన రాష్ట్రాన్ని కుదిపేసింది. సురక్షిత బస్సులు, అగ్నిప్రమాద నివారణా పరికరాలు లేకపోవడం, నిబంధనల ఉల్లంఘనలు ఈ దుర్ఘటనకు కారణమని నిర్ధారణ అయింది. ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, "ప్రయాణికుల జీవితాలతో వ్యాజ్యం చేయకూడదు. నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు రవాణా శాఖ కమిషనర్ మనిష్ కుమార్ సిన్హా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించమని జిల్లా రవాణా అధికారులకు సూచించారు. తనిఖీల్లో 371 కేసులు నమోదు చేసి, 66 బస్సులను సీజ్ చేశారు.

2లో



## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ తమిమ్ అన్సారీయా

**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్:** తుఫాన్ అనంతరం ప్రభావిత ప్రాంతాలలో పరిస్థితులను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం పరిశీలించారు. ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో పర్యటించారు. ప్రత్తిపాడు వద్ద కొండవీడు లోయ వాగు వద్ద నీటి ప్రవాహం పరిశీలించారు. ప్రత్తిపాడు గ్రామంలో కాలువల పూడికలు తీస్తున్న పనులు పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేశారు. పెదనందిపాడు మండలం వరగాని గ్రామం వద్ద నక్కవాగును పరిశీలించి, నక్కవాగు, మేకలవాగును ట్రాక్టర్ పై దాటుకుంటూ వరగాని, పెదనందిపాడు నల్లమడ వాగు వంతెన వద్దకు జిల్లా కలెక్టర్ చేరుకున్నారు. పెదనందిపాడులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేశారు. అచ్చట పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి పంటల మునక, వాటి పరిస్థితుల్ని తెలుసుకున్నారు. ప్రత్తిపాడు వద్ద పత్తి, మిరప పంటలు బాగా దెబ్బతిన్నాయని రైతులు

వివరాలు 2లో...



## తుఫాన్ కార్యక్రమం సేవలో ఎమ్మెల్యే నసీర్ భేష్

రాత్రి 11.30 నుంచి పార్టీ కేడర్ తో సమీక్ష
2:30 గంటల నుంచి కార్పొరేషన్ కంట్రోల్ రూములోనే..
తెల్లవారే వరకు నియోజకవర్గ పరిస్థితిపై ఆరా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** సీఎం చంద్రబాబు స్ఫూర్తితో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మంగళవారం రాత్రి 11:30 గంటలకు స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో కార్పొరేటర్లు, కూటమి నాయకులతో కలిసి సమీక్షించారు. వార్డుల్లో పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీశారు. రాత్రి 2 గంటల వరకు పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని తుపాను ప్రభావాన్ని పర్యవేక్షించిన ఎమ్మెల్యే నసీర్.. రాత్రి 2:30 గంటల వరకు మునిసిపల్ కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ రూము వద్దకు వెళ్లారు. తెల్లవారే వరకు కంట్రోల్ రూము నుంచే అధికార యంత్రాంగంతో మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లో తుపాను ప్రభావంపై ఆరా తీశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం, చెట్లు విరిగిపడటం, పునరావాస కేంద్రాల్లో వసతి సదుపాయాలు, వరద నీటి పారుదల వంటి సమస్యలేమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

### పునరావాస కేంద్రం పరిశీలన

బుధవారం మధ్యాహ్నం స్థానిక పొన్నూరు రోడ్డులోని పునరావాస కేంద్రాన్ని ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. తుపాను ప్రభావం తగ్గినప్పటికీ పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ

వివరాలు 2లో...

## మంత్రివర్యా..! అక్రమ రవాణాపై కేసులు నమోదు చేయవద్దన్నారా..?

- కేంద్రీకృతంగా ఒకేమాట తో కలిసికట్టుగా రేషన్ మాఫియా వ్యాపారం
- పూర్తి స్థాయిలో సహకరిస్తున్న సివిల్ సప్లై శాఖ అధికారులు..
- మన పని మనం చేసుకుంటూ పోదాం అంటున్న అధికారులు..
- టూర్ డైరీ ఫాలో అవ్వాల్సిన అవసరం లేదా..

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో జిల్లా సరఫరాల శాఖలో ప్రశ్నించే వారే లేరు. కేసులు నమోదు చేయాల్సిన అవసరం లేదు. అంతా కలిసికట్టుగా మాట్లాడుకుని ముందుకు సాగడమే.. పౌర సరఫరాల శాఖ మంత్రి మన జిల్లా వారే.... ఒత్తిడి లేకుండా పనిచేయవచ్చు... గతంలోనే పరిచయాలు ఉన్నాయి. రేషన్ మాఫియా వ్యాపారులందరూ కూటమి ప్రభుత్వంలోని సామాజిక వర్గాలకు

2లో



గతంలో రైస్ మిల్లుల వద్ద, రేషన్ షాప్‌ల వద్ద సివిల్ సప్లయిస్, విజిలెన్స్ అధికారులు పట్టుకున్న రేషన్ బియ్యం..

## వణికించిన మొంథా తుఫాన్..!



ఉగ్రరూపం దాల్చిన సముద్రం
చిగురుటాకుల వణికిన పలు జిల్లాలు
తీరం దాటే సమయంలో భీభత్సం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సముద్రుడు ఉగ్రరూపం దాల్చాడు. ఎట్టకేలకు తుఫాన్ తీరాన్ని దాటింది. ఉత్తరకోస్తాలోని కొన్ని జిల్లాల్లో ఈ వర్షం బీభత్సం సృష్టించింది మొంథా తుఫాన్ ఎట్టకేలకు ఏపీలో తీరాన్ని దాటడంతో గత నాలుగు రోజుల నుంచి హైరానా పడుతున్న ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది.

2లో

# ట్రావెల్స్ బస్సులపై కొనసాగుతున్న తనిఖీలు



మొదటి పేజీ తరువాయి

## పల్నాడు జిల్లాలో

పల్నాడు జిల్లాలో మూడో రోజు తనిఖీలు ప్రత్యేక దృష్టిని ఆకర్షించాయి. గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం వంటి ప్రధాన రహదారులపై 17 కేసులు నమోదు చేసిన అధికారులు, 5 బస్సులను తాత్కాలికంగా సీజ్ చేశారు. ఈ జిల్లాలో అగ్నిమాపక పరికరాలు లేని 8 బస్సులు, అత్యవసర ద్వారాలు మూసివేసిన 4 బస్సులు, స్లీపర్ మార్పిడి చేసిన 3 బస్సులు, ఫైర్ అలారం లేని 2 బస్సులపై చర్యలు తీసుకున్నారు. రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ "పల్నాడు హైవేలపై రాత్రి ప్రయాణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ తనిఖీలు ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేస్తాయి" అని తెలిపారు. ఈ జిల్లాలో గత రోజుల్లో 25కి పైగా ట్రావెల్స్ బస్సులు తనిఖీలకు గురయ్యాయి, దీంతో రూ.45 వేలు జరిమానాలు వసూలయ్యాయి. ప్రమాదాల నివారణకు ఈ చర్యలు ముఖ్యమైనట్లే, ట్రావెల్స్ ఆపరేటర్లు నిబంధనలు పాటించాలని అధికారులు హితవు చెబుతున్నారు. ఈ తనిఖీలు రాష్ట్ర రవాణా వ్యవస్థలో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ముఖ్య దశగా మారాయి. భవిష్యత్తులో ఇలాంటి దాడులు కొనసాగుతాయని, అనుమతుల రద్దు వంటి కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సిన్హా స్పష్టం చేశారు.

**రాష్ట్రవ్యాప్తంగా...**

ఎన్టీఆర్ జిల్లాలో అత్యధికంగా 61 కేసులు, కర్నూలులో 37, పల్నాడులో 17, తిరుపతిలో 14, నంద్యాలలో 14 కేసులు నమోదయ్యాయి. మిగిలిన జిల్లాల్లో కూడా 200కి పైగా కేసులు ఉన్నాయి, మొత్తం 371కి చేరాయి.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ తమిమ్ అన్సారీయా

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. పత్తి పంట పూర్తిగా పాడయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. యూరియా లభ్యత తక్కువగా ఉందని తెలిపారు. వర్షాలు కారణంగా పంటలు రక్షించుకునేందుకు అవలంభించాల్సిన పంటల యాజమాన్య పద్ధతులను వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు వివరించారు. జిల్లాలో ఐదు వేల క్వింటాళ్ల యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. ఆర్ అండ్ బి రహదారి ఆనుకుని ఉన్న కాలువలు సంవత్సరాలుగా పూడికలు తీయకపోవడంతో ఎక్కువ వర్షాలు కురిసేటపుడు పొలాల్లో నీరు ఎక్కువై రహదారులు మీదకు వస్తుందని రైతులు తెలిపారు. నక్కవాగు, మేకలవాగు పూడిక లోతుగా తీయాలని వారు కోరారు. వాగులు పొంగటం వలన రహదారులపై రాకపోకలు నిలిచిపోతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వరద ప్రభావంను పరిశీలించామన్నారు. నక్కవాగు, మేకలవాగుల వలన పంట పొలాలు మునగడం జరిగిందన్నారు. నిబంధనల మేరకు రెండు రోజుల్లో పంట నష్ట అంచనాలు తయారు చేయడం జరుగుతుందన్నారు. తుఫాను అనంతర చర్యలు వేగవంతం చేశామని చెప్పారు. పారిశుధ్యం లోపం లేకుండా చూడాలని ఆదేశించామన్నారు. కాజ్ వేల వద్ద నిరంతర పర్యవేక్షణ జరగాలని అన్నారు. విద్యుత్ పునరుద్ధరణ జరుగుతోందని చెప్పారు. రహదారులపై 84 చెట్లు పడిపోయాయని, వాటిని తక్షణం తొలగించే ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని వివరించారు. వసతి గృహాలు, పాఠశాల భవనాలు వర్షానికి బాగా తడిసి ప్రమాదకరంగా ఉండవచ్చని, తడి గోడలు విద్యుత్ ప్రవాహానికి కారణం కావచ్చని, వాటిని జిల్లా విద్యా శాఖ అధికారి, సంక్షేమ శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి సురక్షితంగా ఉన్నాయని నిర్ధారణ చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. పునరావాస కేంద్రాలలో ఉన్నవారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. జిల్లాలో 153 పునరావాస కేంద్రాలలో తొమ్మిది వేల మంది ఉన్నారని, వారికి నిత్యావసర సరుకుల కిట్లు సిద్ధం చేస్తున్నామని అన్నారు. పునరావాస కేంద్రాలలో ఉన్నవారికి ఒక వ్యక్తికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. అయితే ఒక కుటుంబం నుండి ముగ్గురు అంతకంటే ఎక్కువ మంది ఉన్నప్పటికీ గరిష్ఠంగా మూడు వేలు మాత్రమే చెల్లించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, తహసీల్దార్లు సుజాత, హేనప్రియ, వెంకటస్వామి, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వణికించిన మొంథా తుఫాన్..!

మొదటి పేజీ తరువాయి



అంతర్వేదిపాలెం వద్ద మంగళవారం రాత్రి ప్రవేశించి అర్ధరాత్రి దాటిన తరువాత పూర్తిగా ల్యాండ్ అయింది. ఇక అనంతరం మొంథా తుఫాన్ బలహీనపడిపోయింది. అయితే గత కొన్ని రోజులుగా సముద్రంలో ఉంటూ నానా విధాలుగా ఏపీని ఇబ్బంది పెట్టిన మొంథా తుఫాన్ తీవ్ర అల్ప పీడనంగా రూపాంతరం చెందినా సముద్రం మాత్రం ఇంకా శాంతించలేదు. ఏపీలో చాలా చోట్ల చూస్తే సముద్రం ముందుకు దూసుకుని వచ్చింది. తీరాన్ని భారీగా కోసేసింది. దీంతో సాగరుడి ఉగ్ర రూపం చూసి తీర ప్రాంత ప్రజలు భీతిల్లుతున్నారు. మరో వైపు ఈ గాలి వేగానికి అలజడులకు సముద్రం అతలాకుతలం అయి కెరటాలు పెద్ద ఎత్తున ఎగిసిపడతాయి దాంతో పాటు వెనక ఉన్న నీళ్ళన్నీ ముందుకు తోసుకుని వస్తాయి. ఆ జోరులో సముద్రం రెండు అంగలు ముందుకు వేసి తీరాన్ని మరింతగా చొచ్చుకుని వచ్చినట్లుగా కనిపిస్తుంది. తుఫాన్ అనంతరం సముద్రం సాధారణ స్థితికి చేరుకోవడానికి కనీసం రెండు రోజులు పడుతుందని ఒక అంచనా ఉంది.

# తుఫాన్ కార్యక్రమం సేవలో ఎమ్మెల్యే నసీర్ భేష్

మొదటి పేజీ తరువాయి

సురక్షితంగా ఇంటికి చేర్చే వరకు వెన్నంటే నిలుస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రంలో భోజన వసతి సదుపాయాలు చక్కగా ఏర్పాటు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందించిన సేవలపై ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. తుపానుకు దెబ్బతిన్న ప్రాంతాల్లో తిరిగి యుద్ధప్రాతిపదికన సాధారణ పరిస్థితులు తీసుకొస్తామని వెల్లడించారు. ప్రజల కోసం పని చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే నజీర్ కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రివర్యా.! అక్రమ రవాణాపై కేసులు నమోదు చేయవద్దన్నారా..?

మొదటి పేజీ తరువాయి

చెందినవారే. వచ్చే ప్రభుత్వం నాటికి మనం ఈ స్థానంలో ఉండం. కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. వివాదాలు, గొడవలు, కేసులను ఎంకరేజ్ చెయ్యొద్దు. అనే ధోరణిలో గుంటూరు జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారులున్నారు. ఇంత ధైర్యంతో కలిసికట్టుగా పనిచేసుకుందాం అనే ఆలోచనలతో ముందుకు సాగుతున్న అధికారుల తీరు చూసి చిన్న చిన్న వ్యాపారస్తులు, రేషన్ షాప్ డీలర్లు నిద్రపోతున్నారు. కింది స్థాయి అధికారులు నుండి పై స్థాయి అధికారి వరకు ఒకే మాట... ఒకే బాట లో ముందుకు సాగుతున్న తీరు చూస్తే ఔరా..! ఇటువంటి క్రమశిక్షణ, పనిలో నిజాయితీ అభివృద్ధి కోసం, అక్రమాలను అరికట్టడం కోసం ఉంటే ఎంత బావుండు అని అనక ఉండలేరెవ్వరూ.. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారుల పనితీరు అందరిని విస్మయానికి గురిచేస్తుంది గడిచిన ఏడాది కాలంలో కనీసమైన కేసులు నమోదు చేయడానికి కూడా అధికారులు కాలు కదపడం లేదు. ముగ్గురు, నలుగురు వ్యాపారుకు అంట కాగుతూ రేషన్ మాఫియా నాయకుల నుండి లంచాలు వసూలు చేయడానికే ఓ కింది స్థాయి అధికారిని నియమించుకుని దర్జాగా దగాకోరు పనులను జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని చక్కబెడుతుండడం విశేషం.

గుంటూరు తూర్పు నియోజకవర్గం, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, ప్రత్తిపాడు నియోజకవర్గంలో కొంత భాగం ఇమిడి ఉన్నాయి. ఇవి కాక పొన్నూరు, మంగళగిరి, తెనాలి, తాడికొండ నియోజకవర్గాలు 30 కిలోమీటర్ల వ్యవధిలోనే ఉన్నాయి. ఏ నియోజకవర్గానికి వెళ్లాలనుకున్న అక్రమంగా రేషన్ బియ్యం రవాణా జరుగుతుంది అని సమాచారం అందిన గంటలోపే ఘటన స్థలానికి చేరుకొని దాడులు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. అయినా దాడులు చేసేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఒకటి సుప్రయోజనాలు అయితే, రెండవది ప్రజా ప్రతినిధుల ప్రయోజనాలను కాపాడేడమేనని స్పష్టం అవుతుంది.

## మంత్రివర్యా.! కేసులు నమోదు చేయవద్దన్నారా..?

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రిది గుంటూరు జిల్లాలోని తెనాలి నియోజకవర్గం. తెనాలి నియోజవర్గం నుండే జనసేన పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొంది మంత్రిగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సొంత జిల్లాలో కేసులు లేకుండా పనిచేసుకోండి, తనకు, సొంత నియోజకవర్గానికి, జిల్లాకు, రాష్ట్రానికి చెడ్డపేరు రాకుండా చూసుకోండి అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి హోదాలో సొంత జిల్లా అధికారులకు మార్గ నిర్దేశం చేసి ఉండవచ్చు గాక..! సొంత జిల్లాలో చెడ్డ పేరు తీసుకురావద్దని చెప్పి ఉండవచ్చు ఏమో గాని, అక్రమాలను ప్రోత్సహించమని, అక్రమ రవాణాను అడ్డుకోవద్దని కచ్చితంగా ఏ మంత్రివర్యులు కింది అధికారులకు ఆదేశాలు ఇచ్చే అవకాశం లేదు. "చెడ్డ పేరు తీసుకురావద్దు" అన్న మాటను ఆసరాగా చేసుకున్న సివిల్ సప్లై శాఖ అధికారులు అందిన కాడికి దండుకునే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వంలో కొందరు అధికారులు స్వీకరం చుట్టినట్లుగా సుస్పష్టం. చెడ్డ పేరు తీసుకురావద్దని చెప్పిన మంత్రికే చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరిస్తున్న సదరు అధికారులు పనితీరుపై పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు మరోమారు క్షేత్రస్థాయి పరిశీలనలో వచ్చిన ఫిర్యాదులపై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని బాధ్యులపై చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

## టూర్ డైరీ నిబంధన ఏం చెప్తున్నాయి...?

విధి నిర్వహణలో భాగంగా టూర్ డైరీ ని మైండింగ్ చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. విధి నిర్వహణలో భాగంగా గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రతి నెల కొన్ని ప్రాంతాలను, రేషన్ షాపులను, ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్లను, ఎఫ్ సి ఐ గోదాములను తనిఖీలు చేయాల్సి ఉంటుంది. అలాగే ఆకస్మిక తనిఖిల పేరుతోనూ ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి నేరుగా స్టేజ్ టు కాంట్రాక్ట్ లో భాగంగా ఏర్పాటు చేసుకున్న లారీలలో లోడ్ చేసిన బియ్యం సక్రమంగా రేషన్ షాపుల వద్దకే చేరుతున్నాయా లేక దారి మళ్ళీ రైస్ మిల్లుల ముసుగులో రేషన్ దందా నిర్వహిస్తున్న మిల్లులకు చేరుతున్నాయా అనే అంశాలను కూడా అప్పుడప్పుడు పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. మండల స్థాయి నుండి జిల్లా అధికారులు ఇవేమి పెద్దగా పట్టించుకున్న పాపాన పోలేదని గత ఏడాది కాలంగా నమోదు చేసిన కేసులను పరిశీలిస్తే ఇట్టే అర్థమవుతుంది.

## మంత్రి వర్యులకు చెడ్డపేరు తెస్తున్న గత పరిచయాలు..

ప్రస్తుతం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నాదెండ్ల మనోహర్ గతంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. అప్పట్లో క్యాబినెట్ హోదాలో పని చేసిన ఇప్పటి మంత్రి వర్యులు మనోహర్ కు ప్రస్తుతం గుంటూరు జిల్లాలో సివిల్ సప్లై శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారులకు పరిచయాలు ఉన్నట్లుగా చెప్పుకుంటున్నారు. ఆ చనువుతోనే ఎక్కువ కాలం గుంటూరు జిల్లాలో పనిచేసేందుకు కొందరు ఉద్యోగులకు అవకాశం వచ్చిందని సివిల్ సప్లై శాఖలో కింది స్థాయి ఉద్యోగులు చెప్పుకుంటున్నారు. ఎక్కువ కాలం పని చేయడం వలన ప్రజలకు వచ్చిన నష్టమేమీ లేదు. కానీ అక్రమ రవాణాలను అరికట్టకుండా, రేషన్ కోసం వెళ్లిన తెల్ల రేషన్ కార్డుదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయకుండా, ప్రతి షాపు నుండి నాలుగు టన్నుల బియ్యం రేషన్ మాఫియాకు మొట్ట చెప్పాలని కండిషన్ అప్తై చేయడం మాత్రమే తప్పుగా భావించాల్సి వస్తోంది. మాట వినని డీలర్ల పై మాత్రమే కేసులు నమోదు చేస్తున్న తీరు సర్వత్ర విమర్శలను ఎదుర్కొంటుంది. ఈ కేసులు నమోదు వెనుక కూడా వేరే అంతరార్థం దాగి ఉందని అందరికీ తెలిసిందే. రేషన్ మాఫియా నాయకులు చెప్పిన రేటుకే ఆ ఏరియాలోని రేషన్ షాపులలోని రేషన్ ను అక్రమంగా అమ్ముకోవడానికి అనధికారికంగా ప్రజాప్రతినిధుల వద్ద పాట పాడుకున్న ( పర్మిషన్ తీసుకున్న) వారు నిర్ణయించిన ధరకు ఇవ్వకపోతేనే ఈ కేసులు నమోదు అవుతున్నాయని కొందరు రేషన్ డీలర్లు నేటి దినపత్రిక సూర్య ప్రతినిధుల వద్ద వాపోతున్నారు.

**మంత్రి బాటలోనే ఎమ్మెల్యేలు...**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి దిశా నిర్దేశాలతోనే జిల్లాలోని ఎమ్మెల్యేలు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎవరి స్థాయిలో వారు మాట కలుపుకుని అధికారులతోనూ, వ్యాపారులతోనూ స్థానిక ఎమ్మెల్యేలు అంట కాగుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఒకరి నియోజకవర్గంలో మరొక వ్యాపారి వచ్చి రేషన్ బియ్యం కొనుగోలు చేయకూడదు అనేదే ఈ పాటలో ముఖ్యమైన కండిషన్ అని కొందరు వ్యాపారులు చెప్పుకుంటున్నారు. ఈ కండిషన్ కూడా గుంటూరు జిల్లాలో సక్రమంగా అమలు చేయడం లేదని కొందరు అధికారులపై వ్యాపారులు గుర్రుతో ఉన్నారు.

# మొంథా తుఫాన్ వలన ఉద్యాన రైతులకు సూచనలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని మల్లవోలు, కొత్తగానేషునిపాడు , పిల్లుట్ల గ్రామంలోని అరటి, మిరప , బొప్పాయి తోటలను మండల ఉద్యాన అధికారిని అంజలి పరిశీలించి మొంథా తుఫాన్ కారణంగా కురిసే వర్షాలలో ఉద్యాన రైతులకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మాట్లాడుతూ తోటలో నిల్వ ఉన్న నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించే ఏర్పాటు చేయాలన్నారు . అరటి లో విరిగిన చెట్లను రెండు పిలకలు వదిలి కోసివేయ్యాలన్నారు.అరటి బొప్పాయి తోటల్లో గాలికి చెట్లు పడిపోకుండా కర్రలతో ఊతం ఇవ్వాలన్నారు. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగ నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలన్నారు. అరటి తోటలు నీటి ముంపుతో తోట 2రోజులు ఉన్నట్లయితే వీలైనంత త్వరగా నీరు తీసి వేసి, తోటలను ఆరెలా చేసి చెట్టు ఒక్కంటికి 100 గ్రా యూరియా, 80గ్రా పోటాష్ ఎరువులను వేసుకోవాలన్నారు.ఉరికెత్తిన మిరప పొలంలో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు.మొక్కలు వడబడి తలలు వాల్చినట్లయితే లీటర్ నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ మరియు 19:19:19 5 గ్రాములు కలిపిన ద్రావణాన్ని 4-5 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. పై పాటుగా ఎకరానికి అదనంగా 50 కిలోల యూరియా,25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ మరియు 200 కిలోల వేప పిండి వేయాలన్నారు. నేల అదునుకు వచ్చిన వెంటనే గొర్రు వేసి అంతర కృషి చేసినట్లయితే త్వరగా ఆరుతుందన్నారు. మొక్కలు తేరుకున్న తర్వాత అవసరాన్ని బట్టి సూక్ష్మ పోషకాల మిశ్రమం 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలన్నారు.అరటి, బొప్పాయి, మిరప మరియు కూరగాయల తోటల్లో నీరు నిల్వ వుండటం వలన వేరుకుళ్ళు తెగులు రాకుండా కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా మాంకోజబ్ లేదా రిడొమిల్ మందు పిచికారి చేసుకోవాలన్నారు . ఈ విదంగా రైతులు వర్షంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు ప్రభాకర్ రెడ్డి, హనుమంతు నాయక్ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** మెంథా తుఫాన్ కారణంగా గురజాల నియోజవర్గం పిడుగురాళ్ల పట్టణం లోని వరద ఉధృత ఎక్కువగా ఉన్న యరపతినేని నగర్,రిక్షా కాలనీ, రజక కాలనీ, బుడం జంగాల కాలనీ నందు ఎప్పటికప్పుడు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అధికారులతో.. మరియు కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ, వరద ఉధృతి తగ్గించే విధంగా జెసిబి లతో గండి కొట్టిస్తూ.. వరద వలన కూలి పనులకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్న బుడం జంగాల కాలనీ వాసులకు బియ్యం, కూరగాయలు, కందిపప్పు లాంటి నిత్యవసర సరుకులని కూటమి నాయకుల ద్వారా పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ... ఇబ్బందుల్లో ఉన్న మమ్మల్ని ఆదుకొని నిత్యవసర సరుకులు అందించిన గురుజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కి ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఎప్పటికప్పుడు అధికారులతో మరియు కూటమి నాయకులతో మాట్లాడుతూ.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేయాలని, అదేవిధంగా సహాయ కార్యక్రమాలలో పాల్గొనేలా నాయకులను భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తగా నకరికల్లో పర్యటించిన డిప్యూటీ ఎంపీడీవో

**నకరికల్లు మేజర్ న్యూస్ :** ముంథా తుఫాను దృష్ట్యా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో నకరికల్లు లోని బుడగ జంగాల కాలనీలో బుధవారం డిప్యూటీ ఎంపీడీవో కేవీ.శివ ప్రసాద్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసుల నుండి తుఫాన్ కారణంగా ఏర్పడిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారూ. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అంటు వ్యాధులు ప్రభ తగు జాగ్రత్తలు తీసుకోవాలని శివ ప్రసాద్ సూచించారు కాలనీని పరిశీలించిన వారిలో వీఆర్వో అబ్బిరెడ్డి, శారద, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గోపిరాజు,పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలం లోని ఈమని గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని బుధవారం ఏపీ ఎంఐఎస్డిసి చైర్మన్ మరియు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు పరిశీలించారు. తుఫాన్ బాధితులను పరామర్శించి వసతులను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ తీరం దాటిన వర్షాలు ఉంటాయని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులకు సహకరించాలని సూచించారు . పునరావాస కేంద్రాల వద్ద పారిశుధ్యం ను కట్టుదిట్టంగా చేయాలని స్పష్టం చేశారు. తుఫాన్ బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో ఉన్నవారికి ఆహారం ,నీరు, వైద్యం ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులకు, సిబ్బందికి, సూచించారు .పునరావాస కేంద్రాల్లో అందుతున్న సేవల్ని ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించి కేంద్రంలో ఉన్న బాధితులకు భోజనాన్ని వడ్డించారు. రాష్ట్ర మంత్రి మరియు స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ ఆదేశాలు మేరకు అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో పునరావాస. కేంద్రంలో ఉండే ప్రజలకు అందిస్తున్న భోజనాన్ని శ్రీనివాసరావు స్వయంగా వడ్డించారు .ఆర్టిజిఎస్ కేంద్రం నుండి నిరంతరం పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉంటూ బాధితులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ ఆదేశాలు ఇచ్చారన్నారు. తుఫాన్ వలన ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సచివాలయంలోని ఆర్టిజిఎస్ కేంద్రం నుండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల భద్రత కోసం రాత్రి పగలు పనిచేస్తున్న అధికారులను అభినందించారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , అవసరమైతే పునరావాస కేంద్రాల్లోని ఉండి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, ఎంటిఎంసి జనసేన పార్టీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీ రావు, మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు ,తాడేపల్లి మండల అధ్యక్షులు ఎస్. నాగేశ్వరరావు ,సీనియర్ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు, దుగ్గిరాల మండల వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య ,ఎంటిఎంసి జనసేన కార్యదర్శి బి. ఉమామహేశ్వరరావు, చిట్టెం అవినాష్, ఎన్ .శ్రీధర్ ,జి .శ్రీనివాసరావు ,జనసేన నాయకులు సాయి కృష్ణ, కే. రమణ, గోపిశెట్టి బుజ్జి, వంశీ, ఈ మని గ్రామ అధ్యక్షులు.కె. దేవదాస్ , అంచేమారుతి వరప్రసాద్, ఎన్ డి ఏ కూటమి నాయకులు . కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# గురజాలలో ఈదురుగాలులతో వర్షం

**గురజాల మేజర్ న్యూస్ :** మొంధ తుఫాను ప్రభావంతో గురజాల మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది దీనితో మండలంలోని లో తట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి మరోవైపు ఈ ప్రాంతంలో మూడు రోజులు కురుస్తున్న వానకు పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచి ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తుఫాను కారణంగా ప్రజలు ఇంటి నుంచి బయటకు రావద్దని అధికారులు సూచించారు



# నీట మునిగిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కాసు కాసు మహేష్ రెడ్డి

**గురజాల మేజర్ న్యూస్:** గురజాల నియోజకవర్గం మొంథా తుఫాన్ కారణంగా గురజాల మండలం చర్లగుడి పాడు గ్రామం నందు నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను అధికారులు పరిశీలించి రైతులకు తగిన సహాయం అందించి వారికి కొంత ఉపశమనం కలిగించేల చర్యలు చేపట్టాలని కోరిన గురజాల మాజీ శాసనసభ్యులు శ్రీ కాసు మహేష్ రెడ్డి.



# పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని అందజేసిన దాతలు

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** తుఫాన్ నేపథ్యంలో దుగ్గిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు దాతలు ఆహారాన్ని అందజేశారు .నియోజకవర్గం శాసనసభ్యులు ఐటి హెచ్ఆర్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు కూట మి నాయకులు దుగ్గిరాలలో తుఫాను పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు ఆహారాన్ని పంపిణీ చేశారు .దుగ్గిరాల గ్రామంలోని చెన్నకేశవ నగర్, ఆర్సిఎం చర్చ్, షాది ఖానాలో ఆహార పానీయాలను దోస్త్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి నరసింహారెడ్డి, తాసిల్దార్ ఐ .సునీత ,ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ. గూడూరు వెంకటరావు. వల్లూరు నరసింహారావు, గద్దె వాసు, పఠాన్ జున్ను ఖాన్ ,హర్షవర్ధన్ ,నక్కా చిరంజీవి ,డి .చంటి. నవీన్, పంచాయతీ సెక్రటరీ కె .వివేకానంద, వీఆర్వోలు , తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధులపై ఆరోగ్య సిబ్బంది సర్వే

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది సర్వే చేపట్టారు. తుఫాను వర్షాల కారణంగా గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. గ్రామ ప్రజలు విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ అధికారులు అంటువ్యాధులపై సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. వైద్యాధికారిని అనుపమ ఆధ్వర్యంలో తొలుతగా జ్వరాలపై సర్వే చేపట్టారు. ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దోమల వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అనూష,కుమారి, ఆశా కార్యకర్తలు సుఫియా, స్వప్న, ఆశ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల.. జలమయమం





**సత్తెనపల్లి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం నుండి పెదకూరపాడు, పిడుగురాళ్ల, నరసరావుపేట వెళ్ళే మార్గంలోని మొంథా తుఫాను కు లోవెల్ చప్టాలన్నీ వాగుల ప్రవాహాలతో ఉప్పొంగి పోయాయి. మొంథా తుఫాను గత రాత్రి నుండి కురిసి వర్షానికి వరదనీరు, పొలాల్లోని నీరు ఒక్క సారిగా ప్రవాహం ఎక్కువై చప్టాల మీదుగా ప్రవహించాయి.దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. ఆర్ టిసి బస్సు సర్వీసులు కొన్ని మార్గాలలో రద్దు చేశారు. కొన్ని మార్గాలలో మద్యాహ్నం నుండి పునరుద్దరించారు. ఆయా చప్టాల వద్ద రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణీకులు ప్రమాదాల్లో చిక్కుకు పోకుండా సేవలందించారు. పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీ పరిశీలించి ట్రెంచ్ లు కొట్టడం, పూడిక తీయించడం నీరు మళ్లించడం ద్వారా వాటర్ క్లియర్ చేశారు. పలు వార్డలలో చెట్లు, విరిగిన కొమ్మలను తొలగించారు. సత్తెనపల్లి తహసిల్దార్ , అర్బన్ సిఐ పట్టణంలోని ఎస్వీజీ డిగ్రీ కాలేజ్ నీ అనుకున్నమాస్టిన్ పేట లోని సుమారు 40 ఫ్యామిలీ నైట్ ఏ టైం లో నైనా వర్ష ప్రభావం ఉండొచ్చునని వారందరినీ పక్కన ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల ,యాదవ హాస్టల్ నకు షిఫ్ట్ చేయుటకు అవేర్నెస్ కల్పించడమైనది, సత్తెనపల్లి నుండి అమరావతి వెళ్ళు దారిలో నందిగామ వద్ద కోల్డ్ స్టోరేజ్ సమీపంగా ఉన్న చప్టా మీదుగా నీరు ప్రవహించింది. పెదమక్కెన గ్రామము దాటిన తరువాత అమరావతి వెళ్ళే మార్గం లో ఒక లోలెవ్ చప్టా అక్కడి వాగు ఉదృతంగా ప్రవహించింది. ఫణిదం నుండి రెంటపాల వెళ్ళే వాగు ,,భట్లూరు నుండి కట్టమూరు వెళ్ళే మార్గంలో, గుడిపూడి వద్ద బ్రిడ్జి పైనుండి నీరు ప్రవహించి ఆయా గ్రమాలకు రాకపోకలు నిలిచిపోయేలా చేశాయి. పెదమక్కెన నుండి గర్నెపూడి వైపు వెళ్ళే మార్గంలో సైతం లోవెలె చప్టాపై నీరు చేరింది. ఆయా ప్రాంతాలలో తగు జాగ్రత్తలు నిమిత్తం విఆర్ ఓ , విఆర్ ఏ లను రాకపోకలు జరగకుండా ఉండేందుకు కాపల ఉన్నారు.సత్తనపల్లి మండలం ఫణిదం గ్రామం నుండి బట్లూరు వెళ్లే రోడ్డు మధ్యలో పొలాల్లో నుండి వర్షపు నీరు రోడ్డుపైకి ప్రవహించింది. సత్తెనపల్లి నుండి అమరావతి వెళ్ళు దారిలో నందిగామ వద్ద కోల్డ్ స్టోరేజ్ సమీపంగా ఉన్న చప్టా మీదుగా నీరు పారింది. ముప్పాళ్ళ మండలంలోని గోళ్లపాడు గ్రామం వద్ద ఉన్న చప్టాపై నీరు పారినా రాకపోకలకు పెద్దగా ఇబ్బంది రాలేదు.

### ముప్పాళ్ళ మండలంలో...

గోళ్ళ పాడు గ్రామంలోని ఎస్టి కాలనీ లో ఇళ్ల మధ్యకు నీరు చేరింది. ఇక్కడ ఉన్న 25 కుటుంబాలను ముందుగానే సిద్ధం చేసి ఉంచిన ఆర్ బి కే కేంద్రం లోనికి తహశీల్దారు నగేశ్ ఆధ్వర్యంలో తరలించారు. మండలం నార్నెపాడు గ్రామం నుండి బేతపూడి గ్రామం కి వెళ్ళే దారి లో ఉన్న లో లెవెల్ చాప్ట మీదుగా వరదనీరు పారింది. రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమైన రాకపోకలను నిలిపివేఎశారు.



## పొంగిపొర్లుతున్న వాగులు

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** తుఫాను వర్షాల కారణంగా మండలంలోని గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. సత్తనపల్లి నుండి అమరావతి వెళ్ళు ప్రధాన రహదారి పై వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తాళ్లూరు వెళ్ళు మార్గంలో గల వాగులు వంతెనల వద్ద వాగులు ఉదృతంగా ప్రవహించడం వలన రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా అన్ని గ్రామాలలో వరద ముంపురువరద ముంపు ఏర్పడింది. తాసిల్దార్ ధనలక్ష్మి పర్యవేక్షణలో అన్ని శాఖల సిబ్బంది గ్రామాలలో సహాయ కార్యక్రమాలు చేపట్టారు. పోలీస్,రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ కు చెందిన సిబ్బంది పలు జాగ్రత్తలు తీసుకున్నారు. విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడింది. వాగులు ఉదృతంగా ప్రవహించడం వలన పంట పొలాలు నీట మునిగాయి.

## సీఐ ఆరోగ్యరాజు చొరవతో యువ రైతు హర్షం



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆటోలో పోగొట్టుకున్న పురుగు మందులను అరండల్ పేట పోలీసులు తిరిగి అప్పగించారు. సుమారు రూ.40 వేలు విలువైన పురుగుమందులను యువ రైతుకు అందించారు. అరడల్ పేట పోలీసులు కథనం ప్రకారం మంగళవారం ప్రకాశం జిల్లాకు చెందిన యువ రైతు పత్తి ఆంజనేయులు గుంటూరు పట్టణం లాలాపేటలో ఓ పురుగు మందుల షాపులో కొనుగోలు చేశారు. పని నిమిత్తం ఆటోలో బ్రాడీపేట వెళ్లే ఈ క్రమంలో పురుగు మందుల పెట్టెను ఆటోలో మర్చిపోయారు. బాధితుడు అరండల్ పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సిఐ ఆరోగ్య రాజు నేతృత్వంలో పోలీసులు తక్షణం చర్యలు చేపట్టి సీసీ కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించి పోగొట్టుకున్న పురుగు మందుల పెట్టెను యువ రైతుకు అప్పగించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మార్గదర్శకత్వంలో ప్రజలు శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నామని, ఇబ్బందులు ఎదురైనప్పుడు పోలీసులను ఆశ్రయిస్తే తప్పక సహాయం అందిస్తానని సిఐ ఆరోగ్య రాజు తెలిపారు.

## తుఫాను దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిజిహెచ్ యునాని డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్ రావూరి మోనిక



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఏర్పడిన తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జి జి హెచ్ యునాని డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రావూరి. మోనిక అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని గర్భిణీల క్షేమ సమాచారాలపై సురక్షిత ప్రాంతా ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఉపయోగించుకోవాలని, నగరంలోని పలు ప్రాంతాల ప్రజలు సురక్ష ప్రదేశాలకు వెళ్లాలని తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- డాక్టర్ ప్రియాంక



**తెనాలి, మేజర్ న్యూస్ :** తుఫాను నేపథ్యంలోనే ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నందులపేట ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక సూచించారు. బుధవారం ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, వేడి వేడి ఆహార పదార్ధములు మాత్రమే భుజించాలని కోరారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సునీత, అరుణ, తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మొంథా తుఫాన్ తో పొంగిపొర్లుతున్న వాగులు

**మాచవరం, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ వలన మాచవరం మండలంలోని గాంధీనగర్ వాగు, నాగేశ్వర పురం తండా దగ్గర పీల్లేరు వాగు, పిన్నెల్లి వాగు విస్తృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధీనగరం చాప్ట్ పై నీరు ప్రవహించడంతో పిడుగురాళ్ల నుండి మాచవరం, గాంధీనగరం గంగిరెడ్డిపాలెం తురకపాలెం హేమారం, చెన్నై పాలెం రేగులగడ్డ కెళ్ళి ప్రయాణికులకు ఇబ్బంది జరిగింది. బుధవారం సాయంత్రం అయినప్పటికీ పిన్నెల్లి వాగు రోడ్డుపై ప్రవహించడంతో వాహనదారులు మాచవరం నుండి పిన్నెల్లి వెళ్లడానికి వీలుపడలేదు. రెవెన్యూ సిబ్బందితో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడడం జరిగింది. మాచవరం తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎస్సై తిరుపతిరావు , డిప్యూటీ తాసిల్దార్ కీర్తి స్రవంతి పర్యవేక్షించారు. ఎస్సై తిరుపతరావు వాగులు సందర్శించి వాటి దగ్గర పికిటింగ్ ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులతో పాటు, వీఆర్ఏలను గ్రామాల్లో ప్రజలను తుఫాను నుండి అప్రమత్తం చేశారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ప్రసాదరావు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేశారు. పంచాయతీరాజ్ అధికారుల తో పాటు, ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభం కు సపోర్ట్ ఏర్పాటు. ఏఈఈ

**మాచవరం, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను వలన పిన్నెల్లి విద్యుత్ సబ్స్టేషన్ సమీపంలో 11కె.వి పోల్ దగ్గర కాలువ ప్రవహించడం వలన కొంతమేర మట్టి కొట్టుకుపోవటం జరిగినది, పొ ల్ 3 అడుగుల లోతులో ఉన్నది మరియు పోలికి సపోర్టు స్తంభం ఉన్నందున ఎటువంటి ప్రమాదం జరిగే అవకాశం లేదు కాలువ ప్రవాహం తగ్గగానే గురువారం ఆ పోల్ యొక్క బాటమ్ని సరి చేయగలమని విద్యుత్ అధికారులు ఎల్ .ఐ. మర్రికంటి విజయకుమార్ తెలిపారు. మాచవరం ఏఈఈ ఆదేశాలతో మండలంలో విద్యుత్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ఎక్కడ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా వర్షాలు పడుతున్నప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ఫంక్షన్ ఏదైనా ఆహారం మిగిలిన సమాచారం ఇస్తే అన్నార్తుల ఆకలి తీర్చే కార్యక్రమంలో మీరు భాగస్వాములు అయినట్లేనని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పెదకూరపాడుకు చెందిన గుడిపూడి శివకృష్ణ ,ఓల్గా వినూత్న దంపతుల కుమారుడు తారక్ అయాన్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో జన చైతన్య సమితి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగుల సహాయకులకు, రోడ్డు పక్కన జీవించే నిరాశయులకు యాచకులకు,బుధవారం ఉదయం పెదకూరపాడు మండలంలోని శాంతి కాలనీవాసులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మొంథా తుపాను కారణంగా భోజనానికి ఇబ్బంది పడే వారికి భోజనం సమకూర్చటం అభినందనీయమన్నారు. ఫంక్షన్ ఏదైనా భోజనం మిగిలిందనే సమాచారం ఇస్తే ఆ భోజనాన్ని వృధా కాకుండా అవసరమైన వారికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి బృందం ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు,దాసరి కారుణ్య బాబు, గోగులపాటి సజీవ్ రూప్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సుమారు 300 మందికి అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.

## వరి పంటలో నుండి నీటిని తొలగించాలి

**సత్తెనపల్లి ,మేజర్ న్యూస్:** ముప్పాళ్ళ మండలంలోని వరి పొలాలు వివిధ దశలో ఉన్నాయని, వాటిలో నీటిని నిలవ ఉండకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు బుధవారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించారు. మొంథా తుఫాన్ అధిక వర్షాలు పడటం వలన ప్రత్తి , వరి పంటలను సందర్శించి తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి తెలియజేయటం జరిగింది.



# పిచ్చయ్య బావి తండా వాసులకు తప్పని తిప్పలు




**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలం పరిధిలోని పిచ్చయ్య బావి తండాలో సుమారు 80 సంవత్సరాలుగా 300 మంది సుగాలి కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. పత్తి, మిరప, కంది వంటి పంటలపై ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్న వీరు ప్రతి వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తండాకు వెళ్లే మార్గంలో ఉన్న వాగు వర్షాకాలంలో ఉద్ధృతంగా ప్రవహించడం వల్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. నల్లమల్ల అరణ్యప్రాంతం నుంచి వచ్చే నీరు ఈ వాగు గుండా ప్రవహించడం వల్ల ప్రతి తుఫాన్, వర్షాల సమయంలో గ్రామం బాహ్య ప్రపంచంతో పూర్తిగా తెగిపోతుంది. గ్రామానికి రోడ్డు సదుపాయం లేకపోవడం, హెల్త్ సెంటర్ లేదా సచివాలయం లాంటి ప్రభుత్వ సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారు. ఒక్క ఆశా వర్కర్ మాత్రమే గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణకు అందుబాటులో ఉంటున్నారు.

### తండావాసులు చెబుతున్నదేమిటంటే..!

ఏ చిన్న పని కావాలన్నా 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న వెల్దుర్తి లేదా 5 కిలోమీటర్ల దూరంలోని శిరిగిరిపాడు గ్రామాలకు వెళ్లక తప్పడం లేదు. వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల పిచ్చయ్య బావి తండా ప్రజలు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారిని కోరుతూ, గ్రామానికి రహదారి నిర్మాణం, వాగు పై చిన్న బ్రిడ్జి ఏర్పాటు, ప్రాథమిక సౌకర్యాల కల్పన వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఈ తండా సమస్యలపై దృష్టి సారించి, వర్షాకాలంలో తండా వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆకాంక్ష స్థానికులది.

## తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం: మేయర్ రవీంద్ర




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మొంథా తుఫాన్ ను సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని, నగరంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ప్రణాళికాబద్ధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూసామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు లు తెలిపారు. బుధవారం మేయర్, కమిషనర్ లు రామాంజనేయపేట, ఇన్నర్ రింగ్ రోడ్, శ్రీకృష్ణదేవరాయ నగర్, తుఫాన్ నగర్ లను పరిశీలించి, తుఫాన్ ప్రభావంపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకొని, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.పునరావాస కేంద్రాల్లో కూడా ఏ లోపం లేకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించారన్నారు. శివారు ప్రాంతాల అభివృద్ధిపై రానున్న కాలంలో ప్రత్యేక కార్యాచరణ మేరకు కృషి చేస్తామని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ, తుఫాన్ నేపథ్యంలో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ముందస్తుగా కచ్చా డ్రైన్ల ఏర్పాటు, మేజర్ డ్రైన్లలో పూడికతీత చేపట్టడం వలన పలు కాలనీలు ముంపు బారిన పడలేదన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు పంపి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించామన్నారు. తుఫాన్ నగర్ లో ప్రజలను పునరావాస కేంద్రాలకు పంపడంతో పాటు సదరు ప్రాంతంలో నిలిచిన నీటిని మోటార్ల ద్వారా బెయిల్ అవుట్ చేయించామని తెలిపారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా జిఎంసి కమాండ్ కంట్రోల్ రూమ్ 0863 2345103 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. పర్యటనలో కార్పొరేటర్ బి.స్మిత పద్మజ, డిఈఈ శ్రీనివాస్, నోడల్ అధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,అధికాలరు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గత రాత్రి తీరం దాటిందని, బుధవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నోడల్, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. ప్రస్తుతం వర్షం నీరు ఎక్కడా నిల్వకుండా ముందస్తుగా తీసుకున్న చర్యలు సత్ఫలితాన్ని ఇచ్చాయని, అలాగే ఈరోజు సాయంత్రం వరకు సిబ్బంది అలర్ట్ గా ఉండాలనీ,నగరంలో ఒరిగిన లేదా విరిగిన చెట్ల వివరాలు తెలియగానే హార్టికల్చర్ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకున్నారని, వారు కూడా ఈ రాత్రి వరకు అందుబాటులో తగిన సామగ్రితో సిద్దంగా ఉండాలన్నారు.క్షేత్ర స్థాయి అధికారులు, ప్రజలకు అనుసంధానంగా ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ లో సిబ్బంది ఫిర్యాదు అందిన వెంటనే సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కంకర ఆర్యూబి, 3 వంతెనల వద్ద నీరు నిల్వకుండా ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. గత రాత్రి నుండి ఇప్పటి వరకు పడిపోయిన చెట్లపై 68 ఫిర్యాదులు అందగా, వాటిలో 45 క్లియర్ చేయడం జరిగిందని, మిగిలిన వాటి తొలగింపు జరుగుతుందన్నారు.నగరంలో ఇంకా ఎక్కడైనా పడిపోయిన చెట్లు, ఒరిగిన విద్యుత్ స్తంభాలు ఉంటె జిఎంసి కంట్రోల్ రూమ్ 0863 2345103 కి తెలియ చేయాలన్నారు.

# ఎటు చూసిన జలమయం

**ప్రత్తిపాడు : మేజర్ న్యూస్ :** మొంతా తుఫాన్ తీరం దాటిన తర్వాత బుధవారం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తూనే వున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గం లోని ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు మండల్లాలో లోతట్టు కాలనీ ల్లోకి, పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరాయి. వేసిన పంటలన్నీ నీట మునిగాయని రైతులు లబో దిబో మంటున్నారు. ఇప్పటివరకు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వరకు నమోదయిన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు మండలం - 98.0ఎమ్ ఎమ్, పెదనందిపాడు మండలం - 98.6 ఎమ్ ఎమ్, కాకుమాను మండలం - 114.0 ఎమ్ ఎమ్, వట్టిచెరుకూరు - 75.8 ఎమ్ ఎమ్ గా నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అందరికి మంచి వసతులు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, ఏదైనా ఏమర్జన్సీ అవసరం ఉంటే ఏమర్జన్సీ నంబర్లకు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. నియోజకవర్గం లోని పరిస్థితి లపై శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అధికార యంత్రగాన్ని అప్రమత్తం చేస్తూ, పర్యటనలు చేస్తున్నారు.



**పెదనందిపాడు మండలం పర్చూరు గుంటూరు ప్రధాన రహదారి లో వరగాని వద్ద వాహనాలు వెళ్లకుండా పోలీస్ లు పహారా**



**కాకుమాను మండలం కొండపాటూరు వద్ద ఉదృతం గా ప్రవహిస్తున్న నల్లమడ వాగు**



**ప్రత్తిపాడు మండలం వంగిపురం లో నీట మునిగిన పంట పొలాలు**

## నీట మునిగిన ఇళ్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కాసు..



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** గురజాల నియోజకవర్గం మొంథా తుఫాన్ కారణంగా వాగు పొంగి పిడుగురాళ్ల పట్టణంలోని 27వ వార్డు రజక కాలనీ నందు ఇళ్లలోకి వర్షపు నీళ్లు చేరి స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో నీట మునిగిన ఇళ్లను పరిశీలించి తక్షణమే ప్రభుత్వం స్పందించి ప్రజలకు సహాయక చర్యలు చేపట్టాలని కోరడమే అంతే కాకుండా కొంతమంది కాలువలను ఆక్రమించుకొని కట్టడాలు నిర్మిస్తున్నరు కాబట్టి స్థానిక ఎమ్మెల్యే, అధికారులు వాటిని తొలిగించాలని మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి స్పష్టం చేశారు.

## తుపాను బాధితులకు ఆహారం పంపిణీ




**తెనాలి, మేజర్ న్యూస్ :** బాధితులకు ఫర్ ది లీస్ట్ ఆఫ్ దెమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆహారం అందించింది. సంస్థ నిర్వాహకురాలు రావూరి అంజలి, డైరెక్టర్ సురేష్ బాబు బుధవారం హార పొట్లాలు, మినరల్ వాటర్ బాటిల్స్ ను పంపిణి చేశారు. పట్టణంలో రైల్వేస్టేషన్, బస్ స్టేషన్, తదితర ప్రాంతల్లోని బాధితులకు పంపిణి చేశారు.

## పక్షవాతం విషయంలో జాగ్రత్త అవసరం

### లలితా హాస్పిటల్ లో పక్షవాతంపై అవగాహన సదస్సు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా, గుంటూరులోని లలితా హాస్పిటల్ ప్రాంగణంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. న్యూరో సైన్సెస్ విభాగాధిపతి, డా. పి. విజయ న్యూరో ఫ్యాకల్టీ- డా. వీరమ్మ , డా. శ్రీనివాసరావు ,డా. రేష్మ , డా. ఉషాకిరణ్ డా. అజ్మా ఆధ్వర్యంలో పక్షవాతం పై అవగాహన సదస్సు నిర్వహించారు. పక్షవాత నివారణకు ప్రతి రోజు కనీసం 30 నిమిషాలు నడక లేదా వ్యాయామం చేయడం, బీపీ , షుగర్ నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానం,మద్యపానం మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, బ్లడ్ కొలెస్ట్రాల్ తగ్గించుకోవడం,, ధ్యానం, యోగ వంటి పద్ధతుల ద్వారా మానసిక వత్తిడిని తగ్గించుకోవడం ముఖ్యమని సూచించారు. స్ట్రోక్ సర్వైవర్స్, కేర్ గివర్స్, సాధారణ ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యూరోసర్జన్ డా. శ్రీనివాసరావు , సీనియర్ న్యూరాలజిస్ట్ డా.వీరమ్మ, డా. రేష్మ , డా. ఉషాకిరణ్ డా. అజ్మా పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో ప్రజలకు ఇక్కట్లు



**తెనాలి, మేజర్ న్యూస్:** తుఫాను ప్రభావం తెనాలి డివిజన్ పై తీవ్ర ప్రభావం చూపింది. మంగళవారం రాత్రి ఒకవైపు భారీ వర్షం మరోవైపు ఈదురు గాలులతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వీటికితోడు చలి తీవ్రత క్కసారిగా పెరిగింది. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు పట్టణంలో నేలవాలిన చెట్లు, విద్యుత్ స్తంభాల తొలగింపును ముమ్మరం చేశారు. పట్టణంలో సుమారు 25 కుపైగా చెట్లు నెలవాలాయి. తెనాలి పట్టణంలోని గంగానమ్మపేటలోని పాత భవనంపై చెట్టు కూలింది. ఆ ఇంటిలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇళ్లు పాక్షికంగా దెబ్బతింది. ప్రహరీ గోడ ధ్వంసం అయింది. మున్సిపల్ అధికారులు చెట్టును తొలగించారు. ఒకవైపు భారీ వర్షం మరోవైపు ఈదురు గాలులతో ప్రజలు గందరగోళానికి గురయ్యారు. తెనాలి డివిజన్ పరిధిలో తుఫాను కారణంగా విద్యుత్ శాఖకు అంచనా ప్రకారం రూ. 25 లక్షల పైగా నష్టం జరిగినట్లు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ తెలిపారు. 12 కు పైగా ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయని, 65 కుపైగా విద్యుత్ స్తంభాలు పడిపోయాయన్నారు. విద్యుత్ తీగలు అనేక ప్రాంతాల్లో తెగిపడ్డాయని తెలిపారు. ముందస్తుగా ట్రాన్స్ఫార్మర్లు సామగ్రి అందుబాటులో ఉండడంతో మరమ్మత్తులు చేపట్టామన్నారు. తుఫాను ప్రభావం ఆర్టీసీపై పడింది. రోడ్లపై చెట్లు, విద్యుత్ స్తంభాలు పడడంతో బస్ సర్వీసులను నిలిపివేశారు. చాలా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు కొద్ది సర్వీసులను మాత్రమే కేటాయించారు. మధ్యాహ్నం నుంచి బస్సు సర్వీసులను పూర్తిస్థాయిలో కొనసాగించారు. నెలలు నిండిన గర్భిణుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి అవాంతరాలు ఏర్పడినా సత్వరమే స్పందించి వాటిని పరిష్కరించారు.

# తుఫాను అనంతర చర్యలు వేగవంతం చేయండి - పారిశుధ్యం వెంటనే చేపట్టండి

గ్రామాల పరిశీలనకు మేకలవాగు ను ట్రాక్టర్ పై దాటుకుంటూ నందిపాడు నల్లమగు వంతెన వద్దకు వెళుతున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** తుఫాను అనంతర చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. తుఫాను అనంతర చర్యలపై సంబంధిత అధికారులతో బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పారిశుధ్యం లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో కూడా పారిశుధ్య పనులు కొనసాగాలని స్పష్టం చేశారు. ఎక్కడా నీరు నిలువ ఉండరాదని అన్నారు. కాలువల్లో పూడికలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. కాజ్ వేల వద్ద నిరంతర పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణ త్వరగా జరగాలని, రహదారులపై చెట్లు పడిపోయి ఉంటే తొలగింపు వేగవంతం చేయాలని చెప్పారు. తుఫాను రీత్యా ఏర్పడిన ఇబ్బందులు ప్రజలు చెప్తే వాటికి ప్రాధాన్యత ఇచ్చి పనులు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం పనిచేయడాన్ని అభినందించారు.

**వసతి గృహాలు, పాఠశాల భవనాలు తనిఖీ చేయాలి**

వసతి గృహాలు, పాఠశాల భవనాలు వర్షానికి బాగా తడిసి ప్రమాదకరంగా ఉండవచ్చని, తడి గోడలు విద్యుత్ ప్రవాహానికి కారణం కావచ్చని, వాటిని జిల్లా విద్యా శాఖ అధికారి, సంక్షేమ శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి సురక్షితంగా ఉన్నాయని నిర్ధారణ అనంతరం మాత్రమే విద్యార్థులను అనుమతించాలని ఆదేశించారు.

**నిత్యావసర సరుకులు పంపిణీకి చర్యలు**



పునరావాస కేంద్రాలలో ఉన్నవారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. పునరావాస కేంద్రాలలో తొమ్మిది వేల మంది ఉన్నారని, వారికి నిత్యావసర సరుకుల కిట్లు సిద్ధం చేయాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ పునరావాస కేంద్రాలలో ఉన్నవారికి ఒక వ్యక్తికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు అన్నారు. అయితే ఒక కుటుంబం నుండి ముగ్గురు అంతకంటే ఎక్కువ మంది ఉన్నప్పటికీ గరిష్ఠంగా మూడు వేలు మాత్రమే చెల్లించాలని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు తమ మండలాల్లో చేపట్టిన పునరుద్ధరణ పనులు వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్ పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించామని చెప్పారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పొలాలు ను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెనాలి పరిధిలోని ఐతానగర్, నేలపాడు, తేలప్రోలు గ్రామాల్లో నేల వాలిన వరి పొలాలను రైతులతో కలసి పరిశీలించి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తేలపోలు రైతు వేజెండ్ల రోశయ్య నేలపాడు రైతు విరాట్ ఏడుకొండలు హయ్యర్ పేట రైతు వంపుగళ్ళ సుమంత్‌లు మాట్లాడుతూ ఎకరానికి రూ. 30 వేలు ముందస్తు కవులు చెల్లించి మరో రూ. 30 వేలు పెట్టుబడి పెట్టామని ఇప్పుడు పాలు పోసుకునే దశలో ఉందన్నారు. తుఫాన్ కారణంగా వరి పైరు నూటికి 70 శాతం నేల వాలిందని ఆవేదన చెందారు. ఈ పరిస్థితుల్లో పంట ఎంతవరకు చేతికి వస్తుందో చెప్పలేమని వారు ఆవేదన వ్యక్తపరిచారు. శివసాంబి రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ లో రెండుసార్లు ఎదబెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని దీనివలన ఎకరానికి రూ. 15 వేలు ఖర్చయిందని చెప్పారు. ఎరువులు సకాలంలో అందక బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేయాల్సి వచ్చిందని రైతులు పేర్కొంటున్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఎకరమును క్షేత్రస్థాయిలో నష్టం అంచనా చేసి ఎకరం వరికి రూ.25వేలు, అరటి, పసుపు, కూరగాయల తోటలకు రూ. 50 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లంక రత్నం, మేకల భాస్కరరావు, రావూరి నాగ గోపి, వేజండ్ల లోకయ్య, మహేష్, పోట్లూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన



**తెనాలి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ వల్ల కురిసిన అకాల వర్షాలు తెనాలి మండలం పరిధిలోని తెనాలి అర్బన్, అంగలకుదురు గ్రామంలో పంటల పరిస్థితిని ఇంచార్జ్ ఏడిఏ ఆర్.విజయ బాబు, మండల వ్యవసాయ అధికారి కె.సుధీర్ బాబు బుధవారం పరిశీలించారు. వర్షాల వల్ల పలు ప్రాంతాల్లో వరి పైరు నేలవాలిందని పొలంలోని నీటిని బయటకు పంపేలా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వరి పైరు పొట్ట దశ, పాలుపోసుకునే దశలో ఉందని అన్నారు. తెనాలి మండలంలో సుమారు 2752 హెక్టార్లలో దెబ్బతిన్న వరిపంటను ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి పి.మురళి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ మహాలక్ష్మి, అల్ఫీ, శివ సత్యం బాబు, నీటి సంఘం అధ్యక్షులు ఈదర బాబు, వెలగపూడి శ్రీహర్ష, రైతులు పాల్గొన్నారు.

## శిరిగిరిపాడు పునరావస కేంద్రంలో ముమ్మర చర్యలు

**వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే జూలకంటి**



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మొంథా తుపాను బీభత్సం సృష్టించింది. వాగులు వంకలు పొంగిపొర్లాయి. దాదాపు 10 గ్రామాల ప్రజలు రాకపోకలు స్తంభించాయి. ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా, వారిని సురక్షితంగా పునరావస కేంద్రాలకు తరలించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను బుధవారం ఆదేశించారు. శిరిగిరిపాడు చెరువు పరిధిలోని పరిశర ప్రాంత గ్రామాలను ఆయన సందర్శించి, పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం శిరిగిరిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాన్ని ఎమ్మెల్యే జూలకంటి సందర్శించి, సౌకర్యాలను సమీక్షించారు. అక్కడ ఉన్న ప్రజలకు తాగునీరు, ఆహారం, చిన్నారులకు అల్పాహారం, మందులను అందజేశారు. వరద బాధితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారుకులకు, కూటమి పార్టీల నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజశేఖర్ నాయక్, ఎంపీడివో ప్రసాద్, టీడీపీ తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కళ్లం రామాంజిరెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు దుర్గి మండలంలో పంటలు నీట మునిగిపోయి రైతుల ఆవేదన



**దుర్గి మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దుర్గి మండలంలోని అనేక గ్రామాల్లో వ్యవసాయ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా మిర్చి, బొప్పాయి, మొక్కజొన్న పంటలు నీట మునిగి పోవడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు. పంటలపై కష్టపడి పెట్టుబడులు పెట్టిన రైతులు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొలాలు నీటమునిగిన దృశ్యాలు రైతుల మనసులను కలిచివేస్తున్నాయి. పంటలు పూర్తిగా నష్టపోయిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం పరిహారం అందించాలని రైతులు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక రైతులు మాట్లాడుతూ మా కష్టం అంతా నీటిలో కలిసిపోయింది, అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి సాయం అందించాలి అని విజ్ఞప్తి చేశారు. మండలంలో వ్యవసాయ అధికారులు నష్టాన్ని అంచనా వేయడానికి పర్యటనలు ప్రారంభించారు.

## విద్యుత్ పునరుద్ధరణ పనులు పర్యవేక్షణలో జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** 'మొంథా' తుఫాన్ వినుకొండ పట్టణాన్ని తాకిన నేపథ్యంలో, భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా కాలువ కట్ట ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ తుఫాన్ ధాటికి అనేక విద్యుత్ స్తంభాలు నేలకూలాయి, ఒక ట్రాన్స్ ఫార్మర్ కూడా దెబ్బతింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు స్పందించి తక్షణమే మరమ్మతుల నిమితం విద్యుత్ అధికారులను ఆదేశించారు. చేపడుతున్న పనులను ఆయన నేరుగా వెళ్లి పర్యవేక్షించారు. ఆయన వెంట కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ లన పరిశీలించిన కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్ల పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మిర్చియార్డ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రస్తు తం కురుస్తున్న వర్షాల వలన అన్న క్యాంటీన్ల పరిసరాల పరిశుభ్రత పట్ల సిబ్బ ంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా లైట్లు, షింక్ లో నీరు వచ్చేలా ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు.

## పొంగి పొర్లుతున్న సింగర చెరువును సందర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో పట్టణానికి త్రాగునీరు అందించే సింగర్ చెరువు నుండి పొంగి పొర్లుతుంది. బుధవారం ఉదయం ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ఆంజనేయులు అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు కట్టలను, చెరువులోకి నీరు చేరే తీరును పరిశీలించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద నీరు చెరువులోకి చేరకుండా పక్కకు మళ్లించి, చెరువు కట్టలు బలహీన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మల్లికార్జునరావు కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**రేపు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏక్తా దివస్ సందర్భంగా**

# గుంటూరులో భారీ ర్యాలీ

**బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా గుంటూరులో ఏక్తా ర్యాలీ శుక్రవారం ఉదయం 8:30 నిమిషాలకు నిర్వహించబడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. ఏక్తా ర్యాలీ గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు బయలుదేరి నాజ్ సెంటర్ దగ్గర ఉన్న ఉమెన్స్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో బిజెపి శ్రేణులతో పాటు అందరూ కూడా పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జోనల్ ఇన్చార్జ్ నాగోతు రమేష్ నాయుడు పాల్గొంటారని తిరుపతిరావు తెలియజేశారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, వి పాండురంగ విట్టల్, వై.వి.సుబ్బారావు, చరకా కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# తుఫాను బాధితులందరికీ ప్రభుత్వ సహకారం అందించాలి - సిపిఎం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** తుఫాను వల్ల బాధితులైన ప్రజలందరికీ రాష్ట్ర ప్రభుత్వ సహాయం అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు కోరారు. బుధవారం మంగళగిరి, తాడేపల్లి తదితర ప్రాంతాల్లోని పునరావాస శిబిరాలను, తుఫాను ప్రభావిత ప్రాంతాలను సిపిఎం నాయకత్వ బృందంతో సహా ఆయన సందర్శించారు. పునరావాస శిబిరాల్లో ఉన్న బాధితులు సిపిఎం బృందం తో మాట్లాడుతూ పది సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారన్నారు. వర్షాల కారణంగా తాము ఉంటున్న ఇళ్లలోకి నీరు వచ్చి నివాసానికి అనుకూలంగా లేకపోయిందని, గత కొన్ని రోజులుగా పనులు చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని తెలిపారన్నారు. మరి కొంతమంది తుఫాను బాధితులుగా ఉన్నప్పటికీ తాము శిబిరాలలోకి వస్తే తమ ఇళ్లలో ఉండే సామానుకు భద్రత లేకపోవడం ఇతర కారణాలు రీత్యా సహాయ శిబిరాల్లోకి వెళ్లలేకపోయామని, ఇళ్లలో నీరు నిల్వ ఉండడంతో వాటిని తోడిపోసుకునే పనిలో వల్ల ఇళ్లవద్ద వండాల్సి వచ్చిందని తెలిపారన్నారు. రాత్రి అంతా వర్షం పడుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఇళ్లను కనిపెట్టుకొని ఉండాల్సి వచ్చిందని తెలిపారన్నారు. మంగళగిరి లోని కొత్తపేట స్కూల్, తాడేపల్లి లోని పోలకంపాడు ప్రాథమిక పాఠశాల, తాడేపల్లి హైస్కూల్, సీతానగరం స్కూలు తదితర పునరావాస శిబిరాలను పుష్కర కాలనీ నివాస ప్రాంతాన్ని బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ పునరావాస శిబిరాలలో తలదాచుకుంటున్న వారితోపాటు శిబిరాలలోకి రాలేకపోయినా తుఫాను బాధిత పేదలందరికీ కుటుంబానికి మూడు వేల రూపాయలు చొప్పున ఆర్థిక పరిహారం నిత్యావసర సరుకులు వెంటనే అందించాలని కోరారు. ఇళ్లలోకి నీరు వచ్చిన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇందుకుగాను తక్షణమే అధికారులు ఎన్యుమరేషన్ చేయాలని అన్నారు. గత కొద్ది కాలంగా తుఫాను ప్రభావంతో రోజువారి పని చేసుకునే పేదలందరికీ పనులు దొరకక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎదురైందని అటువంటి వారందరినీ ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తుఫాను ప్రభావంతో ఇల్లు దెబ్బ తిన్నవారికి నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం పూనుకోవాలని అన్నారు. తుఫాన్ వల్ల నివాసిత ప్రాంతాలలో పారిశుధ్యం అంటూ రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున వాటిపై చర్యలు తీసుకునేందుకు ఆయా శాఖలను అప్రమత్తం చేయాలని అన్నారు. సిపిఎం బృందం లో పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి, మంగళగిరి పట్టణ కార్యదర్శి వి జవహర్‌లాల్, తాడేపల్లి పట్టణ నాయకులు భాస్కర్ రెడ్డి, బర్నబసు తదితరులు ఉన్నారు.

# తుఫాన్ బీభత్సం... గ్రామానికి పూర్తిస్థాయిలో నిలిచిపోయిన రాకపోకలు

## వెల్దుర్తి మండలం, పట్లవీడు గ్రామం జలమయం




**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు పల్నాడు జిల్లాలో బీభత్సం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామం తీవ్ర ప్రభావానికి గురైంది. గ్రామం ఒక వైపున చెరువు నిండిపోవడంతో అలుగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది, మరొక వైపున వాగు ఉధృతంగా రావడంతో గ్రామ వీధులంతా నీటమునిగిపోయాయి. ఒక వైపు చెరువు, మరో వైపు వాగు నిండుకుండలా ఉండటంతో గ్రామం మధ్యలో బిక్కుబిక్కుమంటూ ప్రజలు జీవిస్తున్నారు. వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గ్రామంలోని సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం వంటి ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు కూడా జలమయమయ్యాయి.

### ప్రజలు చెబుతున్నదేమిటంటే..!



పట్లవీడు-ఎర్రబాలెం మధ్యలో ఉన్న లోలెవెల్ వాగు వలన ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని. వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తే మాత్రమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవి, అలాగే పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల తక్షణమే స్పందించి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు.

# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఎన్నారై లకు మన్నవ పిలుపు

- అమెరికాలో మీట్ విత్ మన్నవ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీటీఎస్ చైర్మన్
- గూగుల్ తో రాష్ట్రాన్ని టెక్నాలజీలో అభివృద్ధి చేస్తాం
- మోదీ, బాబు, పవన్, లోకేష్ ల సారధ్యంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** అమెరికా లోని న్యూజెర్సీ రాష్ట్రం లో జరిగిన **"మీట్ విత్ మన్నవ మోహన కృష్ణ"** కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ అన్నారు. ప్రవాస ఆంధ్రులు, వ్యాపార వేత్తలు, అమెరికా టీడీపీ నాయకులు, స్థానిక తెలుగు సంఘాల ప్రతినిధులు శ్రేయోభిలాషులు మంగళవారం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ... "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పునరుద్ధరణ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్న నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్రాన్ని సాంకేతికత, పారిశ్రామికత, ఇన్నోవేషన్ కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అప్రతిహతం" అని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ యువతతో కలసి రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఉత్సాహం నింపుతున్నారని అన్నారు. ఇటీవల గూగుల్‌తో సంతకం చేసిన చారిత్రాత్మక ఎం ఓ యు రాష్ట్రానికి బలమైన సాంకేతిక పునాది వేస్తుంది. గూగుల్ డేటా సెంటర్లు, ఏఐ పరిశోధనా కేంద్రాలు, స్టార్టప్‌లకు మద్దతు కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాయి అని అన్నారు. చంద్రబాబు కలల ప్రాజెక్ట్ అయిన క్వాంటం వ్యాలీ అమరావతిని ఆసియాలోనే అతిపెద్ద టెక్నాలజీ హబ్‌గా నిలబెడుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆధునిక కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయి. వేలాది ఉద్యోగ అవకాశాలు, బిలియన్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ఖాయం అని పేర్కొన్నారు. "ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమన్వయంతో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో అడుగులు వేస్తోంది. ఇది కేవలం రాజకీయ కూటమి కాదు - ఇది అభివృద్ధి కూటమి. కేంద్రం-రాష్ట్రం సమన్వయంతో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతికత రంగాల్లో విశేష ఫలితాలు సాధ్యమవుతున్నాయి". తదుపరి ఆయన అమెరికాలోని ప్రవాస ఆంధ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ... "ప్రవాస ఆంధ్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. మీరు అందరూ పరిశ్రమలు స్థాపించి, పెట్టుబడులు పెట్టి, టెక్నాలజీ పరిజ్ఞానాన్ని రాష్ట్రానికి తీసుకురావాలి. చంద్రబాబు దూరదృష్టి, లోకేష్ నాయకత్వం కలయికతో ఆంధ్రప్రదేశ్ మళ్లీ సుజలాంసుఫలాం రాష్ట్రంగా మారుతోందని మన్నవ అన్నారు. మన రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాస ఆంధ్రుల పాత్ర ఎంతో కీలకం. మీ పెట్టుబడులు, మీ సహకారం ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లగలవు. పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పునర్నిర్మాణ యాత్రలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్.ఆర్.ఐ లు మన్నవ మోహన కృష్ణ ని సత్కరించి, రాష్ట్రంలోని అభివృద్ధి రంగాలపై విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిన ప్రవాస ఆంధ్రులు మన్నవతో పలు అంశాలపై సంప్రదింపులు జరిపారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై సుదీర్ కుమార్





**దుర్గి మేజర్ న్యూస్ :** మొంథ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రజలు ఎవరూ బయటకు వెళ్లకూడదని, అత్యవసర పరిస్థితులు మినహా బయట ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఎస్సై సుదీర్ కుమార్ సూచించారు. ముటుకూరు, కోలగుట్ల, పోలేపల్లి, దుర్గి శివార్లలోని వాగులు తీవ్రంగా పొంగిపొ ర్లుతున్నాయని తెలిపారు. వర్షం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రమాద ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. పోలీసు, రెవెన్యూ సిబ్బంది పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# తుఫాన్ దెబ్బకు రైతాంగం విలవిల - నీట మునిగిన వరి, మినపపంటలు

## ఈదురు గాలులతో అరటి పసుపు నిమ్మ కూరగాయ రైతులకు తీవ్ర నష్టం





### ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల డిమాండ్

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆరుగాలం శ్రమించి సాగు చేస్తున్న పంట పొలాలు తుఫాను దాటికి పంట పొలాలు నీట మునగడంతో డెల్టా ప్రాంత రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఏడాది ఖరీఫ్ సీజన్ మొదటి నుండి రైతులకు అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. డెల్టా ప్రాంతాల్లో ఏడాది ఎక్కువ మంది రైతులు వేద పద్ధతిలో వరి సాగు ప్రారంభించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే తరచూ వర్షాలు పడటంతో మొలకలు సరిగా రాకపోవడంతో ఎక్కువ శాతం మంది రైతులు రెండు, మూడు సార్లు తిరిగి వెద పెట్టాల్సి వచ్చింది. ఒకపక్క తరచు వర్షాలు మరోపక్క ఎరువుల కొరత వంటి సమస్యలతో సతమతమవుతూ సాగు చేస్తున్న రైతాంగానికి మంతా తుఫాను ముంపు తెచ్చి పెట్టింది. దాదాపుగా అన్ని ప్రాంతాల్లో పొట్ట దశలో ఉండడంతో ఎక్కువ శాతం నేలవాలాయి. దీంతో కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ప్రతి రైతు ఒక్కొక్క ఎకరాకు సుమారు రూ.25వేల నుండి రూ. 30 వేలు వరకు పెట్టుబడులు తెచ్చి పెట్టామని ఇప్పుడు తుఫాను దాటికి మొత్తం దెబ్బతిని పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే దిగుబడికి పెట్టిన పెట్టుబడికి సంబంధం లేకుండా పోతుందని అప్పు తెచ్చి మరి పెట్టుబడులు పెట్టామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి, మినిము రైతులతో పాటు వాణిజ్య పంటలైన అరటి, పసుపు, నిమ్మ, కూరగాయల సాగు చేసే రైతులు కూడా పెద్ద మొత్తంలో తుఫాను దెబ్బకు నష్టపోయారు. కొల్లిపర పరిసర ప్రాంతాలు లంక గ్రామాల్లో సైతం ఈదురు గాలుల్ల దాటికి అరటి తోటలు ఎక్కడ ఎక్కడ పడిపోయాయి. కూరగాయలు సాగు చేస్తున్న రైతులు పొలాల్లో నీరు నిలవడంతో పంట మొత్తం నాశనమైందని ఆవేదన చెందుతున్నారు. తుఫానుకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని లేని పక్షంలో రైతు కుటుంబాలు రోడ్డున పడతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. కౌలు రైతులు అప్పులు తెచ్చి పంటలు సాగు చేస్తున్నామని తుఫాన్ దెబ్బకు కురిసిన వర్షం ఈదురు గాలులు రైతులను నిండా ముంచాయని అన్నారు. కొల్లూరు కొల్లిపర చేబ్రోలు తదితర మండలాల్లో అరటి పసుపు నిమ్మ రైతులతో పాటు వరి సాగు చేసే రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రైతులు 50 శాతం పైగా పంట నష్టపోయారని ప్రభుత్వం రైతులకు అండగా ఉండి వారిని ఆదుకోవాలని కోరుతున్నారు.

### ప్రభుత్వం ఆదుకోవాలి... అన్నదాసు నాగేశ్వరరావు, ఎరుకలపూడి



తుఫాను దెబ్బకు వరి పైరు నీట మునిగి తీవ్రంగా నష్టపోయాను ప్రభుత్వమే తమను ఆదుకోవాలి. ఎకరాకు రూ.20 నుండి రూ.30 వేల అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాం. ప్రభుత్వం ఆదుకోకపోతే మా రైతుల పరిస్థితి అగమ్య గోచరం.

### మినుము, వాణిజ్య పంటలతో తీవ్రంగా నష్టపోయాం... శ్రీకాంత్ బాబు, కటివరం



మినుము పంటతోపాటు అరటి పసుపు, కూరగాయల సాగులో తీవ్రంగా నష్టపో యాం. పెట్టుబడులు తిరిగి పెట్టే స్తోమత కూడా లేదు. చేతి కొచ్చిన కూరగాయలు, అరటి పంట నేల పాలయ్యింది. ఇప్పటికే అప్పుల పాలు అయ్యాం. ప్రభుత్వం స్పందించకపోతే మా కుటుంబాలు రోడ్డున పడతాయి.

# మొంథా తుపాను సహాయ కార్యక్రమాల్లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** మొంథా తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విస్తృతంగా పర్యటించారు.పునరావాస కేంద్రాలు, లోతట్టు ప్రాంతాలు, కాలనీల్లో పర్యటించి బాధితులకు అందుతున్న సహాయ కార్యక్రమాలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. అధికారు మధ్య సమన్వయ లోపం లేకుండా చూడాలని, వరద సహాయ కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జీవీ హెచ్చరించారు. తుపాను బాధితుల కోసం వినుకొండ నిర్మల పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పరిశీలించారు. పునరావాస కేంద్రంలో ఆహారం, తాగునీరు, మందులు అందు బాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఆందోళన చెందాల్సిన అవస రం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు ధైర్యం చెప్పారు.

**తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన చీఫ్ విప్ జీవీ**

మొంథా తుపాను ప్రభావంతో వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలో నీటమునిగిన అరుంధతి కాలనీ, రజక కాలనీని చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పరిశీలించారు. బాధితులను వినుకొండ నిర్మల పాఠశాలలోని పునరావాస కేంద్రానికి తరలించారు. నీటమునిగే ప్రాంతాలను గుర్తించి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు తక్షణమే అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, పునరావాసం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**మొంథాను సమర్థంగా ఎదుర్కొంటాం: చీఫ్ విప్ జీవీ**

మొంథా తుపాన్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తుపాను రాష్ట్రంలో అనేక ఇబ్బందులు సృష్టిందని, ప్రభుత్వం ఎంతో అప్రమత్తంగా ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నివారించగలిగామన్నారు. సీఎం చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సచివాలయంలోనే ఉండి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. ఆర్టీజీ సెంటర్‌కు వచ్చిన సమాచారాన్ని విశ్లేషించి రియల్ టైమ్‌లో సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ముందస్తు చర్యలు చేపట్టడం వల్లే ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా నివారించగలిగామన్నారు. ప్రజాప్రతినిధులతో పాటు అన్నిశాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా ఇచ్చేలా పనిచేస్తున్నామని చెప్పారు. కూలిన విద్యుత్ స్తంభాలను యుద్ధప్రాతిపదికన తొలగించి సరఫరా పునరుద్ధరించేందుకు ట్రాక్టర్లు, జేసీబీ యంత్రాలు, ఇతర సామగ్రిని సిద్ధం చేశారన్నారు. రోడ్లపై కూలిన వృక్షాలను కూడా తొలగించడం జరుగుతుంద న్నారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరించి సాధారణ స్థితికి తెచ్చేలా అధికార యంత్రాంగం మొత్తం కష్టపడి పనిచేస్తుందన్నారు.

**తుపాను బాధితులతో పాటు అన్నదాతలకు అండగా ఉంటాం: జీవీ**

తుపాను ప్రభావంతో పలుచోట్ల గుడిసెలు, మట్టిమిద్దెలు కూలిపోయాయని, వారందరిని ఎన్డీఏ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నష్టపోయిన వారందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేసి భవిష్యత్తులో వారంతా సంతోషంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. తుపాను కారణంగా రైతులు కూడా నష్టపోయారని, వరి, మొక్కజొన్న, మిర్చి, పత్తి, పొగాకు, కంది సాగుచేసిన రైతులు నష్టపోయారని, వారిని కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. నష్టపోయిన రైతుల పంటల వివరాలను సర్వేల ఆధారంగా అధికారులు నమోదు చేయాలని, ఎంత విస్తీర్ణంలో నష్టపోయారు, ఎంతమేర నష్టం జరిగిందో నమోదు చేయాలని ఇప్పటికే వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించామన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా 200 కుటుంబాలకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు ఆ కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నానో యూరియాపై అవగాహన కల్పించాలి - కలెక్టర్ అన్సారీయా



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** నానో యూరియాపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం తుఫాను అనంతర పరిస్థితులను పరిశీలించుటకు ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో పర్యటించిన కలెక్టర్ కాకుమానులో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో యూరియా నిలువలు, నానో యూరియాను పరిశీలించారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్



అయితా నాగేశ్వర రావు ఎరువులు, నానో యూరియాను గురించి వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ నానో యూరియాను ఉపయోగిస్తున్న రైతుల అనుభవాలను రైతులకు తెలియజేయాలని తద్వారా ఉపయోగించుటకు ముందుకు వస్తారని చెప్పారు. రైతులకు దానిపై విశ్వాసం కలిగే వరకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కొల్లిమర్లవాగు లాకులు పరిశీలన కాకుమాను మండలంలోని కొల్లిమర్ల గ్రామం వద్ద కొల్లిమర్లవాగు లేకులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కొల్లిమర్లవాగులో పలు వాగులు కలుస్తాయని, వాగులో పూడికలు ఎక్కువగా ఉండటం వలన ప్రవాహానికి ఆటంకం కలుగుతోందని స్థానిక రైతులు తెలిపారు. పాత బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం సక్రమంగా ఉండటం లేదని, కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయడం వలన ప్రవాహానికి వెసులుబాటు కలుగుతుందన్నారు. ఆధునీకరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ - తక్షణ చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా

## పల్నాడు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు, 300 మందికి పైగా పునరావాస కేంద్రాలకు తరలింపు





**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావంతో పల్నాడు జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. చెరువులు, వాగులు, రోడ్లు మునిగి, చెట్లు కూలిపోవడంతో రాకపోకలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా స్వయంగా రంగంలోకి దిగి, పునరావాస కేంద్రాలు, వరద ప్రభావిత ప్రాంతాలు పరిశీలించి, సహాయ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. 300 మందిని పైగా 12 పునరావాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రాలలో ఆహారం, వైద్యం, టిఫిన్‌లు సదుపాయాలు ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట సుగాలి కాలనీ జడ్పీ హైస్కూల్ కలెక్టర్ కృతికా శుక్లా స్వయంగా పరిశీలించి, ఫుడ్ ప్యాకెట్లు అందజేశారు. విద్యార్థులకు టిఫిన్ వసతులు సమీక్షించి, **"ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలి"** అని ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశారు. అచ్చంపేట మండలం రుద్రవరం గ్రామంలో కర్నూలు నుంచి వచ్చిన 7 కుటుంబాలను (మగవారు 13, ఆడవారు 10-మొత్తం 23 మంది మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పునరావాస కేంద్రానికి తరలించారు. రాజుపాలెం మండలం కొత్తపాలెం, కొండమోడు, గణపవరం గ్రామాల్లోని పునరావాస కేంద్రాల్లో ఆహార ఏర్పాట్లు చేశారు. విటంరాజుపల్లి లో నీట మునిగిన ఇళ్లలోని 60 మందికి బోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అమరావతి మండలం అమరావతి, పెదమద్దూరు, మల్లాది గ్రామాల్లో మూడు పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాజుపాలెం మండలం గణపవరం, కొత్తూరు గ్రామాల్లో రెండు పునరావస కేంద్రాల ఏర్పాటు చేశారు. అచ్చంపేట మండలం కోగంటివారి పాలెం లో 1 కేంద్రం, నాదెండ్ల మండలం అమీన్ సాహెబ్ పాలెం లో 1 కేంద్రం, వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పునాలా వస కేంద్రంలో 40 కుటుంబాలకి టిఫిన్, భోజనం జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేశారు. వినుకొండ మండలం నిర్మల హైస్కూల్‌లో 300 మందికి రొంపిచర్ల మండలం అచ్చయ్యపాలెంలో 13 మంది వలస కూలీలకు 30 కేజీల బియ్యం అందించారు. ఊడిజెర్ల ఎస్సీ కాలనీలో పడిపోవడానికి ప్రమాదం ఉన్న 3 గృహాల కుటుంబాలుని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**మొత్తం 12 పునరావాస కేంద్రాల్లో 300 మందికి పైగా తరలించారు, విరిగిపడిన చెట్లు, పొంగి పొర్లిన వాగులు**

తుఫాను ప్రభావానికి జిల్లా వ్యాప్తంగా అనేక భారీ చెట్లు విరిగి పడ్డాయి. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్షణ చర్యల్లో భాగంగా రహదారులకు అడ్డంగా విరిగిపడిన చెట్లను తొలగించారు. వాగులు వంకలు పొంగి రహదారులపై ప్రవహించాయి. ఆయా ప్రాంతాల్లో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సేవకులు కల్వర్టులు వాగులు, రోడ్లపై ప్రవహించే రాకపోకలను నిషేధిత ఆజ్ఞలు అమలు చేశారు. కాపలా కాశారు. ఈపూరు మండలం ఈపూరు-కారంపూడి రహదారిపై కూలిన చింత చెట్టును జేసీబీ సహాయంతో తొలగించారు. రొంపిచర్ల మండలం ముత్తనపల్లి-మునమాక రైల్వే స్టేషన్ రోడ్డులో 4 తుమ్మ చెట్లు క్రేన్‌తో తొలగించారు. పరిగటిచెర్ల చెరువు నిండి రోడ్డుపైకి వచ్చిన నీటిని క్రేన్ ద్వారా కట్టకు గండి కొట్టి, వాగులోకి డైవర్ట్ చేశారు. పాలపాడు సచివాలయం వెనుక వాగులో చెట్లు తొలగించి, ఎస్టీ కాలనీలోకి నీరు రాకుండా చర్యలు తీసుకున్నారు. రాజుపాలెం మండలం కొండమోడు-పేరెచర్ల నేషనల్ హైవే కు రెడ్డిగూడెం లో-లెవల్ చప్పట్ల నీటి డ్రైనేజ్ క్లీనింగ్ చేశారు. గురజాల రోడ్ లో పిడుగురాళ్ళా సెక్షన్‌లో కూలిన చెట్టు కొమ్మలు తొలగించారు. సత్తెనపల్లి-అచ్చంపేట రోడ్లో పెట్రోల్ బంకు దగ్గర విరిగిపడిన చింత చెట్టు తొలగించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఈ పనులను పర్యవేక్షించారు. చిలకలూరిపేట అడ్డరోడ్డు లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి పొంగి పొర్లుతున్న వర్షపు నీటిని పరిశీలించారు. ఎడ్లపాడు మండలం తిమ్మాపురం బైపాస్ అండర్‌పాస్ వద్ద వర్షనీరు నిలిచి ఉండటంతో, హైవే అధికారులకు డ్రైనేజ్ ద్వారా తొలగించాలని, పొలాల్లోకి వెళ్లకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. నరసరావుపేట మండలం కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణం సమీప బ్రిడ్జిపై కత్వవాకు పొంగిపొరటం వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

# ఘనంగా గాయత్రి ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభోత్సవం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక గంగానమ్మపేట లో నూతనంగా ఏర్పాటు చేసిన ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 67వ శాఖను డబల్ హార్స్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ మునగాల శ్యాంప్రసాద్ ప్రారంభించారు. తెనాలి పోస్టల్ ఎంప్లాయిస్ కోపరేటివ్ సోసైటీ లిమిటెడ్ అధ్యక్షులు డిఎల్ కాంతారా వు, కుమార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, రాష్ట్ర డాల్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు నంబూరు వెంకట కృష్ణమూర్తి పలువురు బ్యాం కు పాలక వర్గ సభ్యులు బ్యాంకు వివిధ విభాగాలను ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డబల్ హార్స్ ఫుడ్స్ ఎండి మోహన్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో యూనిట్ బ్యాంకుగా ప్రారంభించబడిన గాయత్రి కోపరేటివ్ బ్యాంక్ వినియోగదారులకు పారదర్శక సేవలో అందిస్తుందని నేడు మల్టీ స్టేట్ బ్యాంకుగా రూ.3608.70 కోట్ల వ్యాపారాన్ని సాధించి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో 67 బ్రాంచీలు కలిగి ఉండటం సంతోషకరమన్నారు. ది పోస్టల్ ఎంప్లాయిస్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు డిఎల్ కాంతారావు మాట్లాడుతూ గాయత్రి బ్యాంకులో మొబైల్ బ్యాంకింగ్, ఆర్టిజిఎస్, ఎటిఎం, సేవలతో పాటుగా ఖాతాదారుల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయటం మంచి పరిణామమని అన్నారు. కుమార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు ఖాతాదారులకు రూ.2 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం కేవలం 550 కి సేవింగ్స్ ఖాతాను ప్రారంభించడం వినియోగదారులకు ఎంతో ఉపయోగకర మని అన్నారు. గాయత్రి బ్యాంకు సేవలను అందరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర డాల్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు నంబూరు వెంకట కృష్ణమూర్తి మాట్లాడుతూ గాయత్రి బ్యాంకులో ఎటువంటి హిడెన్ చార్జీలు లేకుండా పేద మధ్య తరగతి వినియోదారుల కోసం అన్ని రకాల రుణాలు అందిస్తుందని అన్నారు. గాయత్రి బ్యాంక్ రీజనల్ మేనేజర్ కోటా శ్రీనివాసులు మాట్లాడుతూ వినియోగదారులకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు పాలకమండలి సభ్యులు, పుర ప్రముఖులు, వ్యాపారులు, బ్యాంకు సిబ్బంది, పాల్గొన్నారు.

## గిరిజనులను రక్షించిన అధికారులు, నాయకులు

### హనుమాపురం తండా వాగు అవతల చిక్కుకున్న గిరిజనులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో పల్నా డులో కురుస్తున్న భారీ వర్షాలు రహదారులపై వాగు లు ఉద్ధృతంగా ప్రవహిస్తూ, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ నేపథ్య ంలో వెల్దుర్తి మండలం హనుమపురం తండా సమీపంలోని వరికపూడిశల ప్రాజెక్ట్ రహదారిలో వాగు అవతల చిక్కుకుపోయిన గిరిజనులను అధికారులు మరియు స్థానికులు కలిసి సురక్షితంగా రక్షించారు. రక్షణ చర్యల్లో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి, మండల ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు. వాగు ఉధృతి పెరగడంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నప్పటికీ, స్థానికుల సహకారంతో వేగంగా స్పందించి గిరిజనులను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ఈ సంఘటనపై గ్రామస్థులు అధికారులు, యువనేత కుర్రి శివారెడ్డి తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, వాగులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని సూచించారు.

## రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది- ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలంలో తుఫాన్ కారణంగా నేలకొరిగిన పంట పొలాలను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ బుధవారం పరిశీలించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అధైర్యపడవద్దని భరోసానిచ్చారు. మండలంలోని పలు పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలను పరామర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. పునరావాస కేంద్రాల్లో సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కొల్లిపర మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలు ఇలాంటి విపత్తుల సమయంలో ప్రతి ఒక్కరూ విధిగా బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం బుధవారం కొలకలూరు, నందివెలుగు, అత్తోట, తూములూరు తెనాలి పట్టణంలోని తుఫాన్ పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని కోరారు. ప్రజలు నీటి నిల్వలను తొలగించుకొని పరిశుభ్రముగా ఉంచుకోవాలని కోరారు. అనారోగ్య సమస్య తలెత్తితే సమీప పట్టణ ఆరోగ్య కేంద్రాలలో లేదా తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలను పొందాలన్నారు. కార్యక్రమంలో తెనాలి డివిజన్ సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి ,తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, గ్రామీణ సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, తెనాలి ఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి, జిల్లా సబ్ యూనిట్ అధికారి సూదశివగణేష్, పర్యవేక్షకులు దాసరి మల్లేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్త నవీన్, వార్డు హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శేషమ్మ మృతి కేసు నిష్పక్షపాతంగా దర్యాప్తు – డి.ఎస్.పి అరవింద్




**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** నల్లపాడు స్టేషన్ పరిధి వెంగళాయపాలెం గ్రామానికి చెందిన ఈ పూరి శేషమ్మ ఆత్మహత్య కేసు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నట్లు వెస్ట్ డిఎస్పి, ఇంచార్జ్ సౌత్ డిఎస్పి కే అరవింద్ తెలిపారు. బుధవారం నల్లపాడు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆమె ఆత్మహత్యకు కారణం గ్రామానికి చెందిన కల్లూరి శ్రీనివాస్ కారణం అంటూ పత్రికల్లో ప్రచురించిన అంశాన్ని ఆయన ఖండించారు. మృతురాలు కుటుంబ సభ్యులు.. స్థానికులను విచారించామని చెప్పారు. వాళ్లు ఎవరు కల్లూరి శ్రీను పేరు చెప్పలేదని సూచించారు. సమావేశంలో సిఐ వంశీధర్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృత దేహం లభ్యం



**గుంటూరు క్రైమ్ మెజర్ న్యూస్:** గుర్తు తెలియని మృత దేహం లభ్యమైనట్లు సీఐ వీరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్లవి సినిమా హాల్ సమీపంలో ఊరు పేరు చిరునామా గుర్తు తెలియని మగ వ్యక్తి (55) అపస్మారకస్థితిలో పడి ఉండటం గమనించిన స్థానికులు సమాచారం మేరకు కొత్తపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వ్యక్తిని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు సిఐ వీరయ్య తెలిపారు. సదరు మృతుని ఆచూకీ కోసం చుట్టు పక్కల వారిని విచారించిన ఆచూకీ లభించకపోవడంతో మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు భద్రపరిచినట్లు సీఐ పేర్కొన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు కొత్తపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తపేట పిఎస్ ల్యాండ్ లైన్ నెంబర్ 08632221815కు ఏ.ఎస్.ఐ ఎస్ కే రహమాన్ 9493924373, ఎస్ హెచ్ ఓ నెంబర్ కు 8688831320 వివరాలు తెలియజేయాలని కోరారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన – మాజీ ఎమ్మెల్యే కాసు




**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పరిశీలించారు. ముందుగా గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామం నందు నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం దాచేపల్లిలోని కాటేరు వాగు వద్ద పరిస్థితిని చూసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక దాచేపల్లిలోని కాటేరు వాగుని ఆధునీకరణ చేయబట్టి ఈ రోజు దాచేపల్లిలో ఎటువంటి ఆస్తి నష్టం జరగలేదని, ఒకవేళ ఆధునికరణ చెయ్యకపోతే ఈరోజు దాచేపల్లిలోని సగం ఊరు మునిగి ఉండేది అని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వం వెంటనే స్పందించి తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను అధికారులు పరిశీలించి రైతులకు తగిన పంట నష్టపరిహారం అందించేలా చర్యలు చేపట్టాలని కాసు కోరారు. ఈ కార్యక్రమంలో కోటా కృష్ణ, ములగుండ్ల ప్రకాశ్ రెడ్డి, కొప్పుల సాంబయ్య, మందపాటి రమేష్ రెడ్డి, షేక్ మహబూబ్ సుభాని మైనారిటీ ప్రెసిడెంట్, సింగర్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి

### వైఎస్ ఆర్‌సిపి సమన్వయకర్త సుధీర్ బార్గవ రెడ్డి



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా మండలంలోని గోళ్ళపాడు, మాదల గ్రామాలలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, పంట పొలాలు నీట మునిగాయని, గోళ్ళపాడు ఎస్టీ కాలనీ వరద ముంపునకు గురైందని ప్రభుత్వం స్పందించి నీట మునిగిన ఇండ్లకు, పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని వైయస్సార్ సిపి నియోజకవర్గ సమన్వయకర్త డా. గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఎస్టీ కాలనీ వాసులకు హెల్త్ సెంటర్ లో ఏర్పాటు చేసిన తుఫాను పునావాస కేంద్రం లోసౌకర్యాలను పరిశీలించారు. బాధితులతో మాట్లాడారు. వైద్యసిబ్బంది సేవలందిస్తుండగా వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి అనారోగ్య సమస్యలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయనతో పాటు మండల నాయకులు ఎంజె ఆర్ లింగారెడ్డి, పత్తి అప్పయ్య, షేక్ మౌలిలి, మాచర్ల సామ్యేల్, పరిమి వేణు, తదితరులున్నారు.

## కూటమి ప్రభుత్వ అప్రమత్తతతో తప్పిన తుఫాను ముప్పు



**గురజాల మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ అప్రమత్తతతో పెనుతుఫాను మొంథా నుంచి ప్రజలు బయట పడ్డారని, గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటకం అంకారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల సమయంలోనే ప్రభుత్వ సమర్ధత బయట పడుతుందని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర హోంశాఖ విపత్తుల శాఖ మాత్యులు వంగలపూడి అనిత అనుక్షణం అధికారులతో సమీక్షిస్తూ తుఫాను గండం నుంచి గట్టెక్కించారని ప్రశంసించారు. అధికారులతో పాటు సహాయ చర్యల్లో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, నాయకులు సహాయ చర్యల్లో విస్తృతంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న రెవెన్యూ, పోలీస్, విద్యుత్, రవాణా, వైద్య, మున్సిపల్ సిబ్బందిని అభినందించారు.

### విపత్తులోనూ మారని వైసీపీ తీరు

కూటమి ప్రభుత్వం రాత్రి పగలు తేడా లేకుండా తుఫానును ఎదుర్కొవటానికి తీవ్రంగా కష్టపడుతూ ఉంటే వైసీపీ సోషల్ మీడియాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ తప్పుడు కథనాలు ప్రచారం చేయడం దారుణని అంకారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తుఫాను ప్రభావంతో ఇబ్బందులు పడుతూ ఉంటే వైఎస్ జగన్ పక్క రాష్ట్రంలో ఉండి శవ రాజకీయాలకు పాల్పడటం దారుణమన్నారు. ప్రజల ప్రాణాల రక్షణలో రాజకీయాలకంటే మానవతా విలువలు ముందుండాలి. కూటమి ప్రభుత్వం ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించిందని, విపత్తు సమయంలో సమన్వయంతో పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చుని నిరూపించందని వెల్లడించారు. గురజాల నియోజకవర్గం శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు నియోజకవర్గంలోని అధికారులతో కూటమి నాయకులతో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడుతూ, అధికారులు నాయకుల సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. వర్ష ప్రభావం తగ్గిన తరువాత శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గారు అధికారులతో సమిక్షా సమావేశాలు నిర్వహించి, నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## పల్నాడులో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పల్నాడు జిల్లాలో పరివాహ ప్రాంతాలలో కలెక్టర్ కృత్తిక శుక్ల విస్తృతంగా పర్యటించారు. చిలకలూరిపేట తో పాటు పలు మండలాలలోని వివిధ గ్రామాలలో పర్యటించిన ఆమె సలహాలు సూచనలు అందజేయడంతో పాటు అన్ని ప్రాంతాలలో అధికారులను అప్రమత్తం చేశారు. ఇబ్బందికరంగా ఉన్న ప్రాంతాలలో ప్రొక్లైన్లతో నీటి ప్రవాహాన్ని న్ని ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. పునరావాస కేంద్రాలను పరిశీలించడం అధికారులను అప్రమత్తం చేయడంలో కీలకపాత్ర పోషించిన ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆమె వెంట జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.